సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 23, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# మహాశివరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి



మనుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం లోని ప్రాచీన శ్రీశ్రీశ్రీ శివరామ క్షేత్ర ఆలయం లో ఈ నెల 26 నుంచి జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి శనివారం తన వంతుగా రూ.20,116/- విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# ఎస్ఎల్‌బిసి టెన్నల్‌లో ప్రమాదం


**- 8 మంది మిస్సింగ్, 22 మంది సేఫ్ - మూడు మీటర్ల వరకు కుంగిన పైకప్పు**

**- సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

**- కొనసాగుతున్న సహాయక చర్యలు**








*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనుల్లో శనివారం అపశృతి చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట సమీపంలో టన్నెల్ రిటై నింగ్ వాల్ కడుతుండగా 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేరకు కృంగిపోయింది. శనివారం ఉదయం సొరంగ మార్గం వద్ద సుమారు మూడు మీటర్ల మేరకు పైకప్పు కుంగింది ఇందులో 8 మంది మిస్సింగ్ కాగా 22 మంది సేవ్ అయినట్లు సమాచారం. రిటైనింగ్ వాల్ కూలి టెన్నెల్లో రింగులు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సంఘటనలో పదిమంది గాయపడగా వారికి చికిత్సలు అందిస్తున్నట్టు సమాచారం. మరో ఎనిమిది మంది సమాచారం తెలియడంలేదని బాధ్యత కార్మికులు తెలిపారు. ఆ సమయంలో సొరంగంలో 50 మంది వరకు ఉన్నట్లు సమాచారం నేను బయటికి రప్పించేందుకు అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా ప్రమాద విషయం తెలుసుకొని సంఘటనా స్థలానికి హుటా హుటిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేరుకున్నారు. ఐదు సంవత్సరాల విరామం తర్వాత ఈ మధ్య ఎస్ ఎల్ బిసి పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ టెన్ నెల లోపలికి నీళ్లు వచ్చాయని అందుకే రింగులు విరిగిపోయినట్లు పేర్కొంటున్నారని ఇంకా ఎవరైనా టెన్నెల్లో చిక్కుకుపోయారా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు. యూపీ కి చెందిన పిఎఫ్ మనోజ్ కుమార్, ఎఫ్ ఈ శ్రీనివాస్ , లేబర్ సందీప్ సాహూ, జగట ఎక్సెస్, సంతోష్ సాహు, అనుజు సాహూ, జనరల్ ఆపరేటివ్ సన్నిసింగ్, గురుప్రీత్ సింగ్ తదితరులు ప్రమాదంలో చిక్కుకున్నట్లు సమాచారం. ఎస్ఎల్‌బిసి ప్రమాద సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రికి వివరించగా వెంటనే చర్యలు చేపట్టేందుకు తమ సహాయ సహకారాలు ఉంటాయని సంఘటనపై ప్రధాని హారా తీశారు. రాత్రి కావడంతో సహాయక చర్యలు జరగడం కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని (నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట) జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు శనివారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదం జరగడానికి గల కారణాలు, తదితర వివరాలను వారు అక్కడ ఉన్న ఇంజనీర్లు, ప్రమాదం నుండి బయటపడ్డ వారితో అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఏసిపి మౌనిక ఇతర అధికారులు ఉన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొనినా, ఆడపిల్ల అని తెలుసుకుని అబార్షన్ చేసినా చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిసిపియన్డిటి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించినారు. ఈ చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను విరివిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ సమన్వయంతో పాఠశాలలో కళాశాలలు, డిగ్రీ కళాశాలలో, వైద్య కళాశాలలో, కెజిబివి పాఠశాలల్లో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్న చోట చట్టం యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యతపై ప్రచార సామాగ్రి కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్లు చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తీసుకున్న చర్యలపై వివరించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఎస్పీ రవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనితరాణి, డాక్టర్ నాజియా, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థినికి అస్వస్థత

## స్కూల్ ఆవరణంలో వీధిలైట్లు లేక అంధకారం

## అధికారుల లోపం - బాలికలపై పెను శాపం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న లెంకలపల్లి గ్రామానికి చెందిన బి.హరిణి శనివారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమయానికి ఎవరు అందుబాటులో లేకపోవడంతో తోటి విద్యార్థులే తోడుగా నిలిచి రోడ్డుపైకి వెళ్లి వచ్చి పోయే వాహనాలను లిఫ్ట్ కోసం ఆపడం పలువురిని కలిసి వేసింది. మాల్ రూటు వెళ్తున్న ఒక బాటసారి విషయం తెలుసుకొని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ కి సమాచారం అందించడంతో సుభాష్ స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ఎస్సై పోలీసు వాహనం పంపించి ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. వైద్యం అందించిన ప్రభుత్వ అధికారి డాక్టర్ ఫౌజియా ఆ బాలిక పరిస్థితి నిలకడగా ఉందని చెప్పడంతో తోటి స్నేహితులు ఊపిరి పీల్చుకున్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ మినహా బయటి ఆవరణంలో వీధిలైట్లు వెలగకపోవడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి నెలకొంది. కొంతకాలంగా ఇదే పరిస్థితి ఉందని భయభ్రాంతులకు గురవుతున్నామని విద్యార్థులు చెప్పడం మిగతా 2లో

# మహాశివరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు మునుగోడు మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆ శివుని అనుగ్రహం ప్రతి ఒక్కరి పై ఉండాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థినికి అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

పలువురిని విస్మయానికి గురి చేసింది. మోడల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థినుల బాలికల హాస్టల్ కు సంబంధించి ఏం రక్షణ చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రశాంత వాతావరణంలో బాలికల చదువుతోపాటు ఆ ఆవరణంలో పరిసరాలు అనుకూలంగా ఉన్నాయా అంటే లేవనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారుల లోపంతో హాస్టల్లో చదివే బాలికల పట్ల పెను శాపంగా మారుతుందన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. హాస్టల్లో కెరిటేకర్ 24 గంటలు ఉండి బాలికలకు సేవలు అందించాలి కానీ అక్కడ అలా జరుగుతుందా ఈ పరిస్థితులను బట్టి రక్షణ చర్యలు అక్కడ ఏం లేవన్న విషయం స్పష్టమవుతుందని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు హుటాహుటిన లెంకలపల్లి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం తర్వాత బాలికను ఇంటికి తీసుకెళ్లారు. రాత్రి వేళలో మోడల్ స్కూల్ హాస్టల్ పరిసర ప్రాంతం భయానక ప్రాంతంగా కనిపించడంతో విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి నెలకొంది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు యల్లావుల రాములు డిమాండ్ చేశారు. మిర్చి పంటకు క్వింటాకు రూ. 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాసులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి పెట్టుబడులు గణణీయంగా పెరిగాయని ఎకరాకు రూ. 1,80,000 వేల నుండి రెండు లక్షల వరకు ఖర్చు వస్తుందన్నారు. దిగుబడి మాత్రం 10 నుండి 12 క్వింటాల్ మాత్రమే వస్తుందన్నారు. మిర్చి మార్కెట్లో ధర రూ. 10 వేల నుండి 12 వేలకు పలుకుతుందని దాని వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుంద న్నారు. కేంద్ర ప్రభుత్వాలు వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచిస్తుంటాయని తీరా పంట వచ్చే నాటికి వాటికి మార్కెట్లో గిట్టుబాబు ధర రావడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికే రైతాంగం అప్పులోకి కూరుకపోయిందన్నారు. తక్షణమే ప్రభుత్వాలు మిర్చి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్,జడ వెంకన్న,యల్లావుల రమేష్,కుడితొట్టి స్వామి,బంటు శ్రీనివాస్, మామిడి నర్సయ్య పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇచ్చేంత వరకు పోరాడుతాం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇచ్చేంత వరకు పోరాడుతామని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేఊన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆయన సిపిఎం నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేసి అర్హులైన పేదలందరికి ఇవ్వాలన్నారు. ఎనిమిది సంవత్సరా లుగా నిర్మాణంలో ముగ్గురు కాంట్రాక్టర్లు మారిన డబుల్‌బెడ్‌రూం ఇండక్లు పూర్తికాలేద ని కంపచెట్లు పెరిగి శిథిలమయ్యే పరిస్థితి ఏర్పడింద న్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని లేకుంటే సిపిఎం పార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో తంగెళ్ల వెంకట చంద్ర,మాదూరి నరసింహాచారి, వీరస్వామి, గోపరాజు,పేదలు భాస్కర్,ఉష,వెంకటమ్మ, సైదులు,మారుతి, నాగమణి, యాదమ్మ లక్ష్మమ్మ, శ్రీను, మణెమ్మ,వెంకయ్య పాల్గొన్నారు.

# పెంచికల్‌దిన్నెకు బీటీరోడ్డు నిర్మాణం చేపట్టాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఫత్తేపురం నుండి పెంచికల్‌దిన్నె వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర ఉన్న లింకురోడ్డును బీటీరోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ కోరారు. శనివారం స్థానికంగా ఏర్పాటు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం పెంచికల్‌దిన్నె నుండి ఫత్తేపురం వరకు ప్రజల రాకపోకల అవసరాల దృష్ట్యా జన్మభూమి పథకం ద్వారా మెటల్‌రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికి ప్రస్తుతం అది గుంతల మయంగా మారి వావాన రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. ఫత్తేపురం నుండి పాఠశాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి , పశువైద్యశాలకు, వ్యవసాయ అవసరాల నిమిత్తం తరచూ రాకపోకలు జరుగుతున్నప్పటికి రోడ్డు పునర్‌నిర్మాణం చేపట్టకపోవడంతో రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నియోజకవర్గంలో అనేక బీటీ రోడ్ల నిర్మాణాలు నియోజకవర్గంలో చేపడుతున్నందున ఈ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల అవసరాలు తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆంజనేయస్వామివారికి సహస్త్రనామార్చన పూజలు

హుజూర్‌నగర్‌రూర ల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు, ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించిన నాగవల్లి దళాలతో సహస్త్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను,పులిహోర,దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం,భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# జగదీష్‌రెడ్డి నిన్ను తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## చంద్రబాబు నాయుడుని తెలంగాణ నుంచి తరిమేస్తామనడం సభ్యతకాదు

## మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన టీటీడీపి నాయకులు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ నుంచి తరిమేస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని తీవ్రంగా ఖండిస్తున్నామని సూర్యాపేట నియోజక వర్గ టిటిడిపి అధ్యక్షులు నాతాల రాంరెడ్డి అన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నియోజక వర్గ టిటిడిపి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. పదేండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి తన హుందాను మరచి మాట్లాడడం సరికాదన్నారు. తుంగతుర్తి నియోజక వర్గం నాగారం నుంచి వచ్చిన మిమ్మల్ని సూర్యాపేట ప్రజలు మూడుసార్లు గెలిపించారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు ఎక్కడైనా వెళ్ళి రాజకీయాలు చేయవచ్చు కానీ చంద్రబాబు తెలంగాణకు వస్తే తన్నుతా తరుముతాం అనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా శాసనసభ్యులుగా సభ్యతతో ఉండాలి గౌరవప్రదమైన విమర్శలు చేయాలని వెంటనే నారా చంద్రబాబు నాయుడుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జనరల్ సెక్రటరీ ధరావత్ వెంకన్న, నియోజక వర్గం టిడిపి నాయకులు రవి నాయక్, శెట్టిపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య, కలపట్ల వెంకన్న, గోవిందాచారి, నకిరేకల్ వీరారెడ్డి, కంచర్ల సోమిరెడ్డి పాల్గొన్నారు.

# రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదు

## పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మార్చిలో జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశము నందు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి జిల్లాలోని హైస్కూల్ హెడ్ మాస్టర్లు, మండల విద్యాధికారులు, చీఫ్ సూపరింటిండెంట్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో నిర్వహించుటకు అధికారులు అందరూ సన్నద్ధంగా ఉండాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పకడ్బందీగా నిర్వహించుటకు కృషి చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వెంటిలేషన్, లైటింగ్, బల్లలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పరీక్షా పనిలో పాల్గొనని వ్యక్తులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని అదనపు కలెక్టర్ అన్నారు. రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, అందుకుగాను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, వార్షిక ప్రశ్నలకు ఇంకా సమయం ఉన్నందు వలన చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సాయంత్రం పూట అదనపు క్లాసులు నిర్వహించాలని ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి శీనయ్య, హైస్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్స్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీ విప్లవం రాబోతుంది

## ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీ విప్లవం రాబోతుందని, ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో శుక్రవారం రాత్రి ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్ధాలు గడుస్తున్నా కానీ అగ్రకులాలే ఆదిపత్యం చెలాయిస్తూ ఎన్నికల్లో బీసీలను ఓట్లు వేసే యంత్ర పరికరాలుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడతామని ఇచ్చిన హామీ మేరకు చేపట్టి తూతూ మంత్రంగా చేపట్టి బీసీలను 42శాతం చూపించడంతో బీసీ జెఏసీ, బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం మరలా కులగణన చేయించడం ఎంబీసీ, బీసీ సంఘాల విజయమేనని అన్నారు. బీసీల్లో విప్లవం రాబోతుందని ఎన్నికల్లో అన్ని పార్టీలు పావులుగా వాడుకొని మోసం చేస్తున్నాయని తెలిపారు. బీసీలకు సంవత్సరానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఈడబ్ల్యుసి పేరుతో అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ విద్యార్థులకు మొండి చెయ్యి చూపుతున్నారని దుయ్యబట్టారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యకు పది లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు, బీసీ మేధావులు, బీసీ పట్టభద్రులు ఐక్యమై బహుజన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చాంద్‌పాషా, కుంభం నాగరాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కుంభ వెంకన్న, వట్యాల శేఖర్, బడుగుల నాగార్జున, జానకిరాములు, సుమన్, పంతులు, గుంటూరు విజయ్, పెద్దబోయిన లింగయ్య, రాగం లింగయ్య, బోడపట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర అభివృద్ధిని కాంగ్రెస్ విస్మరించింది

● ప్రాతినిథ్యం లేక పోవడం వల్లనే నిధులు ఇవ్వడం లేదు ● ప్రభుత్వాన్ని నిలదీస్తాం - ప్రజలకు న్యాయం చేస్తాం ● ఎల్బీనగర్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం ● నూతన డ్రైనేజీ పనుల శంఖుస్థాపనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబా నగర అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిచిందని, నగరంలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం లేక పోవడం మూలంగానే నగర అభివృద్ధికి నిధులు కెటాయించడం లేదని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆరోపించారు. గత జిహెచ్ఎమ్‌సి పాలనలో నగర అభివృద్ధికి నిధులు వచ్చేవని, నేడు నిధులు రాక నగర అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. నగరంలో ఎప్పటికపుడు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం నిధులు కావాలన్నారు. ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల మంజూరులో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ క్రాంతి యువజన సంఘం వద్ద దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నూతన డ్రైనేజీ పనులకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికి, నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా అధికారులతో నిత్యం ఫోన్‌లో మాట్లాడి పనులను ముందుకు నడిపించానన్నారు. 118 జి.ఓ విషయంలో ప్రజలు ఎలాంటి ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని హామీఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బా.రా.స అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్‌చౌదరి, మాధవరం నర్సింహ్మారావు, సుమన్‌గౌడ్, నక్క వెంకట్‌స్వామి యాదవ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, గడ్డం మల్లేష్‌గౌడ్, పారంద జగ్‌మోహన్, గంగం శివశంకర్, సతీష్‌చౌదరి, అర్జున్‌గౌడ్, మనోజ్ గౌరిశెట్టి, కొంగరి నరేష్, యంజాల బిక్షపతి, గంగం రాజు, పారంద స్వామి, కాజా శ్రీనివాస్, పి. కృష్ణ, గడ్డం రాజుగౌడ్, బోయపల్లి శ్రీకాంత్, టిఆర్‌ఎస్‌వి మధు, నరేందర్‌గౌడ్, బోళ్ల శ్రీకాంత్, కుంచాల రాంబాబు, ప్రకాష్, అమర్థ్య, యాదగిరిరాజు, సురేష్, శేఖర్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, సాహెబ్‌నగర్ వాసులు కొంగర రమేష్, కొంగర బక్షపతి, కొంగర మారయ్య, పారంద నర్సింహ్మ, పారంద లక్ష్మయ్య, పారంద పెద్ద కృష్ణ, పారంద సుధాకర్, కొంగర జంగ య్య, కొంగర భాస్కర్, కొంగర వెంకటేష్, కొంగర కృష్ణ, కొంగర శ్రీ కాంత్, పారంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పదార్థాలు వినియోగం, నాసిరకం వంటలు మానేయండి

● నాణ్యమైన ఆహార పదార్థాలనే కస్టమర్‌లకు అందచేయాలి : డీసీ రాజు ● నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ● ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : శుచి శుభ్రత పాటించడం లేదు...కల్తీ నూనెలతో నాసిరకం పదార్థాలు తయారీ..అవి, ప్రజల ఆరోగ్యానికి మరింత హానికరం...వినియోగదారులనుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి...ఇకనైనా మీ పద్ధతి మార్చుకోండి...లేకుంటే..రూ1000 .జరిమానా విధిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు చిరు వ్యాపారులును ఘాటుగా హెచ్చరించారు. శనివారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో చిరు తినుబండారాల తయారీదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీ రాజు మాట్లా డుతూ..చిరు వ్యాపారులు ముఖ్యంగా తిను బండారాలు తయారు చేసే, రోడ్డుపై అమ్మకాలు నిర్వహించు వ్యాపారులు శుచి శుభ్రత పాటించడం లేదన్నారు. కొన్ని చోట్ల వ్యాపారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం లేదని తద్వారా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం మెండుగా ఉందన్నారు. అదే విధంగా తాగేనీరు కలుషితంగా ఉంటుందని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, మీ వ్యాపార సంస్థల వద్దకు వచ్చే కస్టమర్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అసలే వచ్చేది వేసవి కాలం.. ప్రజలు అధిక దాహంతో ఎక్కువ మోతాదులో నీరు తాగుతుంటారని, బోరు నీరు వాడకుండా తాగునీరు అంద చేయాలన్నారు. కలుషిత నీరు, నాసిఆహారం తినేవారికి డయేరియా వ్యాధి బారిన పడతారని తెలిపారు.అందుకు ప్రతి వ్యాపారి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యమైన పదార్థాల ను మాత్రమే విక్రయించాలని కోరారు. వివిధ సెంటర్లలో చిరు వ్యాపారాలు నిర్వహించే వారు, మీ వ్యాపార సముదాయం ఎదుట 100 లీటర్ల కెపాసిటీ కల డస్ట్ బిన్ విత్ బ్లాక్ కవర్స్ తో ఉంచాలని ఆయన సూచించారు. వ్యర్థాలను చెత్తబుట్టలలో భద్రపరిచి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపైన మురుగు నీటి కాలువలలో బహిరంగ ప్రదేశాలలో చెత్తపారవేస్తే అట్టి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, రూ.1000/- జరిమానా కూడా విధిస్తామని ఆయన హెచ్చరిం చారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యత గల పదార్థా లను మాత్రమే వంటకు ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, హోటల్స్ నిర్వాహకులు ఇకనైనా నిబంధనలు పాటించాలని, రిఫైనరీ నూనె, నాణ్య మైన ఆయిల్స్ వంటలకు ఉపయోగించాలన్నారు. కల్తీ పదా ర్థాలు, కల్తీ నూనెలో రంగులు, మసాలాలు ఇతర్రతా ఏవైనా కల్తివి వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుకు పంపడానికి కూడా వెనుకాడబోమని డీసీ హెచ్చరించారు. ప్రజలు నుంచి ఫిర్యాదు వస్తే, అట్టి వారిని వదలబోమని, జరిమానా విధిస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జంగారెడ్డి మాట్లాడుతూ..రోడ్లకు ఇరు వైపులా చిరు వ్యాపారులు, ముఖ్యంగా టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, చెరుకురసం, టీఅమ్మకం దారులు శుచి శుభ్రత, పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించా లని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి వ్యాపారి తన జుట్టుకు నెట్టు వాడాలని, గోర్లు కత్తిరించుకోవా లని, గ్లౌజులు ఉపయోగించాలని, ప్రతి వ్యాపారి లైసెన్స్ తీసు కోవాలని కోరారు. నాణ్యమైన పదార్థాలు లైసెన్స్ ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ లేని వారిపై తనిఖీలు నిర్వహించి అధిక మొత్తంలో జరిమానా విధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, నాణ్యమైన పదార్థాలను వాడాల న్నారు. ప్రతివారు డ్రెస్ కోడ్ కూడా ఉపయో గించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాని టరి సూపర్వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసు కోవచ్చునని తెలిపారు. దళారులను నమ్మవద్దని, వ్యక్తి గతంగా కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ విభాగం వారిని సంప్రదిస్తే, తగు నిబంధన ప్రకారం ట్రేడ్ లైసెన్స్ ఇస్తారని దళారులను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులు పలువురు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డిని గెలిపించుకుందాం

బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మోర్థాడ్ మండలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఎన్నికల సమీక్షా సమావేశంలో బిజెపి నాయకులతో కలిసి కార్పోరేటర్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి బిజెపి కి అనూహ్య స్పందన వస్తుందని, ఓర్వలేని ప్రతి పక్షాలు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలకు తెరలేపార ని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ఎమ్మెల్సీగా డా. అంజిరెడ్డి గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నాచారం, మేజర్‌న్యూస్ : కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి పంపిణీ చేశారు. నాచారం డివిజన్‌కు చెందిన 18 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వీఎస్ రెడ్‌రోజ్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్‌పీఆర్‌హిల్స్‌లో గల ఎస్‌వీఎస్ రెడ్ రోజ్ హైస్కూల్లో విద్యార్థులు శనివారం విజ్ఞానశాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో విద్యార్థలు తయారు చేసిన వాతవరణంలో కాలుష్య నివారణ, వర్షపు నీటి నిల్వ, బిందు సేద్యం, మెట్రో రైల్ లాంటి పలు నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మెన్ నీల రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు విజ్ఞానశాసర్త్రంలో పిల్లలకు ఉన్న మేధస్సును వెలికి తీయడానికే ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్‌కు వస్తున్న విద్యార్థులతో స్నేహితునిగా మెలుగుతూ వారి మంచి భవిష్యత్తుకు బాటలు వేయడమే మేము అనుసరిస్తున్న విధానం ఇందులో భాగంగా సమయానుసారం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చదువు పాఠాలు చెప్పడం, తరుచూ టెస్టులు నిర్వహించడం కారణంగా వారిలో ఉన్న కొరతను సరిదిద్దడానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వాణశ్రీ, టీచర్లు పార్వతి, మంజుల, పెద్ద సంఖ్యలో విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కొంపెల్లి మల్లమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల పరిదిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన కొంపెల్లి మల్లమ్మ శనివారం గుండెపోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు మల్లమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారు మల్లేష్,యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న బాధితురాలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తునికి ఉపేంద్ర శ్రీనివాస్‌కి బ్లాక్ ఫంగస్ అనే వ్యాధి రావడం వలన గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందుల్లో వారి కుటుంబం ఆర్థిక బాధలతో మానసికంగా కృంగి పోవడం జరుగుతుంది. దాతల కోసం ఎదురు చూస్తున్న సమయంలో తమ వంతు బాధ్యతగా శ్రీనివాస్‌తో కలిసి చదువుకున్న స్నేహితులు 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఆర్థిక సహాయాన్ని అందించిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. తాను ఎంపీటీసీగా ఉన్న కాలంలో అనేక మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించి పేదలను ఆదుకున్న ఆమె నేడు దీనస్థితిలో ఉండడం పలువురిని కలచి వేసే సంఘటన అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం.సరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్, డిటిపి, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ ‌టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## నేడు జరిగే గురుకుల ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు

### - విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి



మనుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల మునుగోడు ఏ బోడంగపర్తి బాలురు ప్రిన్సిపాల్ జాల రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 5వ తరగతి ప్రవేశాలతో పాటు 6 నుండి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కోసం ఈనెల 23న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది అన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎగ్జామ్ ప్యాడ్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్,పెన్సిల్ తో రబ్బర్ తీసుకురావాలని తెలిపారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సమయపాలన పాటించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థి కోసం మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు






చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం చింతపల్లి కేజీబీవీ స్కూల్ నందు బాలికలు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా డిడబ్ల్యుఓ.కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికల నెలసరి సమయం మరియు వ్యక్తిగత పరిశుభ్రత కి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేశారు. బేటి బచావో బేటి పడావోలో భాగంగా శానిటరీ నాప్కిన్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, సిడిపిఓ సక్కుబాయి, ఎంపీడీవో సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. శ్రీదేవి, ఎంఈఓ నిరుడు అంజయ్య,, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్, సూపర్వైజర్లు, స్కూల్ టీచర్లు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కలిసిన భాజపా నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రశ్నించే గొంతుక, పోరాడే భారతీయ జనతా పార్టీగా నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. మండలంలోని నసర్లపల్లి, గౌరారం, వెంకటంపేట ఉపాధ్యాయులను కలిశారు. గత ప్రభుత్వాల మీద జీవో 317 రద్దు చేయాలని, పోరాటాలు చేసిన అటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ, కావున ఒక్కసారి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో చింతపల్లి మండల అధ్యక్షులు సముద్రాల. నాగేష్ సీనియర్ నాయకులు ధరణపతి రమణారావు, కుక్కడపు రామకృష్ణ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్ యాదవ్, బొడ్డు మహేష్ గౌడ్, పున భీమేష్, కొడిదాల శ్రీనివాస్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### 56వ హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్

## ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న కేతావత్ బీల్యానాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని పి.కే.మల్లేపల్లి గ్రామంలో ఉన్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్. బీల్యా నాయక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా బీల్యా నాయక్ ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తదనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . ఈసందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ ఈ ఉర్సు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పాల్గొంటారని, ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత తో కుడుకున్నది అని, ఆ హల్లా ఆశీస్సులు అందరి పై వుందాలని అన్నారు. పూజ అనంతరం 40 అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు..ఈ కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కే.వి .రమేష్ రాజు, దర్గా ముత్తావలి చాంద్ పాషా,సయ్యద్ పాష,యుసుప్ పాష, షరిప్,అబి , దర్గా కమిటీ సభ్యులు , జైపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.







# శ్రీస్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాధివాసం



హాలియా, మేజర్‌న్యూస్ : శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాదివాసం భారీగా తరలివచ్చిన భక్తులు హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలలో భాగంగా నాలుగో రోజు నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్, త్రీశతాదిక ప్రతిష్టాచార్యుల, రేపల్లె బృందం , సపతి ప్రసాద్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తమ ఇంటి ఆడపడుచుల ద్వారా తీసుకొచ్చిన నీటిని జలాధివాసంలో ఉంచిన స్వామికి పోశారు. అదేవిధంగా ద్వారకామాయి భజన మండలి, కూకట్ పల్లి ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలిస్ సుమారు ఐదు గంటల సమయం ఆలపించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. హాజరైన సుమారు 4 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామిక వెత్త చిట్టిపోలు యాదగిరి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, పేలపూడి బాలకృష్ణ,గౌని రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, నిమ్మల లక్ష్మారెడ్డి, వీరమల్ల శ్రీనివాస్ కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నెర్మటి వెంకట్ రెడ్డి, వీరమల్ల కృష్ణయ్య, కుక్కడ్పు రమేష్, నులక వెంక రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, చెన్నయ్య, మంచుకొండ శ్రీనివాస్, రాజు గోవిందు, బాలరాజు, పాండు నాయక్ మధు, భాస్కర్ రెడ్డి, బచ్చు వెంకన్న, శ్రీనివాస్ పూజారులు రమణశర్మ, మురళి శర్మ, వెంకటాచార్యులు, భీష్మాచారి, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలకు డిస్క్ బెంచీలు బహుకరణ




హాలియా, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ఆధ్వర్యంలో లయన్ యుగంధర్ రెడ్డి భారతి ఆర్థిక సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల ఇబ్రహీంపేటకు 10 డ్యూయల్ డిస్క్ బెంచీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి మరియు దాత లయన్ కీసరి యుగంధర్ రెడ్డి, లయన్ డిస్ట్రిక్ట్ 320 ఈ సెక్రటరీ శివశంకర్ రావు సింహాద్రి, ట్రెజర్ మురళీధర్ రెడ్డి, జి ఎన్ టి కోఆర్డినేటర్ కట్ట అనంతరెడ్డి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి ఆదిరెడ్డి, జోన్ చైర్ పర్సన్ పక్కిర్ వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ బండ నర్సిరెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు కీసర శ్రీనివాసరెడ్డి, మోహన్ ఐతరాజు, గుండ్ల అంజిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, జిన్నేపల్లి భాస్కర్ రెడ్డి, పాదం శీనయ్య, గ్రామస్తులు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, సొసైటీ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, అనుముల సాయి, రేఖ ఎల్లయ్య, పేరూరి శ్రీనివాస్, నలబోతు సోమయ్య సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం అన్నదాతల ఆందోళన

**– కాలువల ద్వారా గొలుసుకట్టు చెరువులు నింపాలని గగ్గోలు**

**– ఆత్మహత్యలే శరణ్యం అంటున్న అన్నదాతలు**



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలానికి కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపాలని రైతులు గత 40రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. శనివారం రాజపేట మండలంలోని పొట్టి మర్రి వాగు నుంచి క్రిందకు వృధాగా పోతున్న గోదావరి జలాల వద్ద నీటిలో నిలబడి రైతులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. రాజపేట మండలం మీదుగా నుంచి పారుతున్న గోదావరి జలాలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్న, మండలానికి ఎటువంటి లాభం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సొంత డబ్బులతో కాలువలు తవ్వించి గొలుసు కట్టు చెరువులు నింపుతామని హామీ ఇచ్చారని, ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో తాము పంట సాగు చేశామని, తీరా చేతులు వెత్తేయడంతో పంటలు ఎండిపోతున్నాయని అప్పులు తెచ్చి పంట సాగు చేశామని, కళ్ళముందే పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి కానీ ఎమ్మెల్యే నుంచి కానీ ఎటువంటి స్పందన లేదని రైతు ప్రభుత్వం గా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని తక్షణమే స్పందించి రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులని నింపాలని రైతాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, మాజీ సర్పంచ్ గుంటి కృష్ణ, ఆత్మ చైర్మన్ వెంకట్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య, చల్మలపల్లి లక్ష్మణ్, చిగుళ్ల బీరయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు కుటుంబ విలువలను తెలియజేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః విద్యార్థులకు చిన్నతనం నుంచే కుటుంబ విలువలను తల్లి దండ్రులు తెలియజేయాలని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణరావు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో నిర్వహించిన కుటుంబ విలువల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి వాళ్ల ఆశీర్వాదం తీసుకుని,తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు కటుంబ విలువలను తెలిసే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తున్న పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక,నాగేశ్వరరావు,సబీనా, రమాదేవి, సాజీదా,తేజస్వీ, సతీష్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రానికి విద్యార్థిని విద్యార్థులు సకాలంలో చేరుకోవాలి

**- ఎంజెబిజిఎల్ పాఠశాల ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి**

**- పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశపరీక్ష**



మనుగోడు, మేజర్‌న్యూస్ : పరీక్ష కేంద్రానికి విద్యార్థిని విద్యార్థులు సకాలంలో చేరుకోవాలి అని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల విద్యాలయం మునుగోడు ప్రిన్సిపాల్ కంకణాల సంధ్యారాణి అన్నారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 5 వ తరగతి ప్రవేశాలతో పాటు 6 నుండి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీల భర్తీ కోసం ఈనెల 23 ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది అని తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎగ్జామ్ ప్యాడ్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్,పెన్సిల్ తో రబ్బర్ తీసుకురావాలని తెలిపారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సమయపాలన పాటించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థి కోసం మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

# పెన్‌పహాడ్, మునగాల మండలాలకు అందించాలి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః యాసంగి సాగుకు శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా విడుదల అయిన నీటిని చివరి ఆయకట్టు కింద ఉన్న పెన్‌పహాడ్ మునగాల మండలాలకు సుమారు 20వేల ఎకరాలకు సకాలంలో నీటిని అందించడంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలం కావడం వల్ల పెన్‌పహాడ్, మునగాల మండలాలకు చెందిన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెన్‌పహాడ్, మునగాల మండలాలకు చెందిన కొన్ని గ్రామాలకు చెందిన రైతులు గత వారం రోజుల నుండి కంటికి నిద్ర లేకుండా రాత్రులు కాపలా కాస్తున్న కానీ ఆత్మకూర్ మండలం కోటినాయక్ తండ దగ్గర, చివ్వెంల మండలము ఖాసీంపేట దగ్గర ఉన్న పెద్ద కాలువ దగ్గర నీటిని క్రిందికి రాకుండా ఆయా గ్రామాల్లోని రైతులు తూములు మూసీ వేస్తున్నారని దీంతో నీటి సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. ఎండిపోతున్న పంటకు ప్రతీ ఎకరానికి 25వేల నష్టపరిహారం ఇవ్వాలని, నీటి సరఫరాను అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెమ్మాది పీరయ్య, నెలమర్రి మాజీ ఎంపిటిసి సభ్యులు శివాజీ, లాల్, రాములు, గోపి, సుధాకర్, గుర్రం వెంకటరెడ్డి, రవి, సీతారాం నాయక్, గాంధీ, చంద్రు, అమ్రోజీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

ఆదివారం
23 ఫిబ్రవరి 2025

# ఇష్టపూర్వకంగానే నా స్థలాన్ని 'కపిల్' కి విక్రయించా

## • స్థల యజమాని ఎన్. గిరిధర్ రావు • రాజకీయంగా ఓర్వ లేకనే నాపై ఆరోపణలు.. ఆ స్థలాన్ని నా సోదరి కోసం కొనుగోలు చేశా : కపిల్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నా తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని ఇతరులకు విక్రయించడం జరిగిందని, దీనిలో ఏలాంటి రాజకీయ ప్రమేయం గాని, ఒత్తిడులు గాని లేవని డిఫెన్స్ కాలనీకి చెందిన నమ్మల గిరిధర్ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో... సంబంధిత వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. నేరేడ్ మెట్ ఢిఫెన్స్ కాలనీలో తన తండ్రి ఎన్. సత్యనారాయణకు 456 ప్లాట్ నెంబర్ లో, 350 గజాల స్థలం ఉందన్నారు. 2015 సంవత్సరంలో తన తండ్రి ఆ స్థలంలో 175 గజాలు నాకు గిఫ్ట్ గాను, తన సోదరుడు ఎన్.జనార్ధన్ రావు కుమారుడు ఎన్. గుణవంతురావుకు మరో 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేశారని చెప్పారు. ఐతే తన తండ్రిని, సోదరుడు ఎన్.జనార్ధన్ రావు మోసం చేసి తన తండ్రి పేరుపై ఉన్న కొన్ని ఆస్తులను తీసుకున్నారని తెలిపారు. దీంతో మనస్థాపానికి గుర్రైన తన తండ్రి తన మనుమడుపై చేసిన గిఫ్ట్ డిడ్ క్యాన్సల్ చేస్తూ, 2019 లో నా పేరు మీద 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డిడ్ చేయడం జరిగిందని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా నా తమ్ముడు ఆ ఇంటిని ఎలాంటి లావాదేవీ లు జరపకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపా రు. ఇటీవల తనకు చెందిన 175 గజాల స్థలాన్ని నేరేడ్ మెట్ మధురానగర్ కు చెందిన కపిల్ కు తన స్థలాన్ని అమ్మడానికి అగ్రిమెంట్ చేశానని చెప్పారు. ఇటీవల కపిల్ అగ్రిమెంట్ చేసు కున్న స్థలాన్ని ఆధీనం లోకి తీసుకునేందుకు, శుభ్రపరచుకు నేందుకు అక్కడికి వచ్చారని తెలిపారు. ఆ స్థలంపై ఎలాంటి అధికారం లేని తన తమ్ముడు వచ్చి తప్పుడు సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడన్నా రు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్స్ తనవైపు ఉన్నా, ఎలాంటి స్థల పత్రాలు లేని తన తమ్ముడికి పోలీసులు సహకరించడం విడ్డూరంగా ఉందని వాపోయారు. తన సోదరు డు ఎన్. జనార్ధన్ రావు పై ఇటీవల తన తండ్రి అనేక కేసులు పెట్టడం జరిగిందన్నారు. చెప్పారు. నా ఇష్ట పూర్వకంగానే , నాకు చెందిన స్థలాన్ని కపిల్ కి విక్రయించానని గిరిధర్ రావు వెల్లడించారు.

★ **అమ్మితే ఆ స్థలాన్ని నా సోదరి కోసం కొన్నా: కపిల్...** ఇటీవల డిఫెన్స్ కాలనీలో ఎన్. గిరిధర్ రావు వద్ద 175 గజాల స్థలాన్ని కొనుగోలు చేసేందుకు తాను అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని కపిల్ చెప్పారు. తన సోదరీ కోసం ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని, ఇందులో భాగంగా ఆ స్థలాన్ని శుభ్రం చేసుకునేందుకు వెళ్లిన సమయంలో గిరిధర్ రావు సోదరుడు ఎన్. జనార్ధన్ రావు వచ్చి అసత్య ఆరోపణలతో తనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని, ఇదంతా రాజకీయంగా ఎదుగుతున్న తనని చూసి ఓర్వలేక చేస్తున్నవేనని ఆ ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.. ఆ సమయంలో అక్కడ నేను లేనప్పటికీ తనపై ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇతని ప్రవర్తన నచ్చకనే ఆయన తండ్రి సత్యనారాయణ రావు ఆయనకు రాసిన గిఫ్ట్ డిడ్ ను కూడా క్యాన్సల్ చేసి, పెద్ద కుమారుడు ఎన్.గిరిజన రావుకు 2019లో గిఫ్ట్ డీల్ చేయడం జరిగిందని చెప్పారు. ఆ 350 గజాల స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు అతని వద్ద లేకున్నా మహిళను అడ్డం పెట్టుకొని అటు పోలీసులను, ఇటు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కపిల్ తెలిపారు.

# మాల, మాదిగ, మిగతా 58ఎస్సి కులాలకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ఉద్యమం

## మందకృష్ణ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : మాల, మాదిగ ఇతర 58ఎస్సి కులాల విద్యార్థి వృఎద్ధికి ప్రత్యేక పాఠశాల ల ఏ ర్పాటుకు మంద కృఎష్ణ మాదిగ ఉద్యమిస్తే తామూ భాగస్వాములమవుతామని, మాలమహానాడు జాతీయ, అధ్యక్షులు పబ్బతి శ్రీకృఎష్ణ సూచించారు. శనివారం నాంపల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, మాదిగ లు ఏ రాజకీయ పార్టీ లో, ఎలాంటి సంస్థ లో పనిచేస్తున్నా రాష్ట్రం లోనే కాకుండా, దేశ ఎన్నికల్లో బీజేపీ కి మాత్రమే మద్దతుగా నిలుస్తూ, ప్రజలకు ఓట్లు వేసి గెలిపించండి అని పిలువు ఇవ్వడమే కాకుండా, బీజేపీ లాంటి మతోన్మాదుల కాళ్ళు మొక్కిన మందకృఎష్ణ ఏ రకంగా కాంగ్రెస్ పార్టీ ని రెండు మంత్రి పదవులు మాదిగలకు కావాలని అడుగుతున్నా రో మంద కృఎష్ణ ఆత్మ పరిశీలన చేసుకోవాలని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృఎష్ణ ఏద్దేవా చేశారు. ఇ రేవంత్ రెడ్డి సైతం స్వ లాభం కోసం రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇది ఏ మాత్రం మంచిది కాదన్నారు. అయన కాంగ్రెస్ నాయకుడీ గా, రాష్ట్ర ముఖ్యమంత్రి గా కాకుండా, కేవలం మాలలను రాజకీయం గానే కాకుండా విద్య, ఉద్యోగ పరంగా శాశ్వతం గా దూరం చేయడానికే కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . మాలలు ఒక క్రమశిక్షణ తో ప్రతీ రాజకీయ పార్టీ లో పనిచేస్తున్నారని, ఏనాడూ కేవలం మాల కులానికి మాత్రమే వాళ్ళు అంకితం కాలేదని. అలాగైతే మందకృఎష్ణ నాయకుడు గా గుర్తింపు కు నోచుకోకాపోయేవారని, ఇది అక్షర సత్యం అన్నారు. ఇప్పటికైనా డప్పులు చెప్పులు అనే మనువు సృఎష్టించిన వృఎత్తులు వదిలేసి, వాళ్ళ సామజిక వర్గానికి చెందిన మంత్రి చెప్పినట్లు, బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు ఎస్సి పిల్లలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో జీవితం కొనసాగిస్తున్న మాదిగ, మాలలే గాక మిగతా 58కులాల పేద పిల్లలకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేయాలనీ అప్పుడు వాళ్ళు కూడా మనతో సమానం గా చదువుతారని, చైతన్య మావుతారని. మొత్తం రిజర్వేషన్స్ మాదిగ, మాలలే అనుభవించాలి అని భావించడం అమానవీయమన్నారు. గతం లో 2004ఇచ్చిన తీర్పు లో ఇలాంటి అనేక ప్రత్యామ్నాయ సూచనలు సుప్రీం కోర్టు తెలుగు రాష్టానికి తెలిపిందని గుర్తు చేశారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే వాటిని వెంటనే అమలు చేయాలని ఆతరువాత వర్గీకరణ అంశం పైన మాట్లాడాలని, డిమాండ్ చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

## • ఆరోగ్యాలను పరిరక్షించుకుందాం • సామాజిక సేవకులు, టి.డీ.పి నాయకులు గద్దె విజయ్‌నేత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కాలనీల వాసులు ఎప్పటికపుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సమాజిక కార్యకర్త, మల్కాజ్‌గిరి తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ కమిటి సభ్యుడు గద్దె విజయ్‌నేత అన్నారు. సమాజ హతం కోరుతు గత 18 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నానని సేవా కార్యక్రమాల ద్వారా మానసిక సంతృప్తి అందుతుందన్నారు. సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్ వారి సహకారంతో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురం సచివాలయనగర్‌లోని సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 6.30 గంటల నుండి 9.30 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కాలనీ వాసులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కడ్నీ వ్యాధులు, గెండె వ్యాధులు,లివర్, షుగర్, బి.పి పరీక్షలు ఉచితంగా నిర్వహించిన వైద్యులు రిపోర్టులు అందజేసి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు చేశారు.

# కార్పొరేటర్ సుజాత నాయక్ ని సన్మానించిన విశ్వేశ్వరాయ కాలనీవాసులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీ లో నెలకొన్న రోడ్లు మరియు డ్రైనేజీల సమస్య పరిష్కారం కోసం శనివారం కార్పొరేటర్ సుజాత నాయక్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైనందున కాలనీ అసోసియేషన్ తరవున కార్పొరేటర్ ని అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అమరనాథ్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి ,కోశాధికారి రాహుల్, సాగర్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఏఈ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తన దృఎష్టి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి , కాలనీవాసులు లాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కృఎష్ణ , ఇలేష్ గౌడ్ , వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , వీరేందర్ రెడ్డి , లట్టుపల్లి రాజశేఖర్ రెడ్డి , రాజు, మహేశ్వర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి ,అశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,నిరంతరం ప్రజా సేవ చేస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే గా అభివృఎద్ధి పనులే కాదు నా అన్న వారికి ఎవరు లేకున్నా నేనున్నా అంటూ భరోసా ఇస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గ అభివృఎద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు లక్ష్మీబాయి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెల్పిన బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు తదితరులు తెలిపారు.

# ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## –బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృఎషి చేయాలని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ అన్నారు.సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంలో పార్టీ బాధ్యతలను అందిం చింద న్నారు.పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్ట పరచడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తా నని చెప్పారు.అందుకు కార్యకర్తలు, నాయకులంతా కలిసి రావాలని కోరారు .సంఘటితమైతేనే విజయాలను సాధించగలమన్నారు.రానున్న జిహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దామని పిలుపుని చ్చారు.కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల మహేశ్,వై.శ్రీనివాస రావు,సుమన్ కుమార్, సుధాకర్ ముది రాజ్,కుషాల్ కుమార్,శివప్రసాద్,అశ్విని శ్రావణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ రాజ్ యాదవ్, పూల రవీందర్‌కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ఈనెల 27 తారీకున జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్లు వెయ్యాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ బీసీ రాష్ట్ర ఉద్యమ నేత, మాజీ డీసీఎంస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలను కోరారు. టీచర్లు అందరూ సమాజంలో మార్పు చేసే దిశలో ఉన్న మీరు రాబోయే తరాల బీసీ సమాజానికి మార్గదర్శులు అవుతారన్నారు. 75 సంవత్సరాలుగా బీసీలు ఏ విధంగా నష్టపోయారో అందరికి తెలుసునని ఇప్పుడున్న తరుణంలో ప్రతి ఒక్క పార్టీ కూడా బీసీల ఉద్యమాలతో నడుస్తున్నది. ఇప్పుడు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలలో 26 వేలు ఓట్లు ఉన్నాయి. కనుక ఉపాధ్యాయ మేధావులైన మీరు, భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత మీ మీద ఉన్నది కావున మీ మొదటి ప్రాధాన్యత, రెండవ ప్రాధాన్యత ఇచ్చి మన బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించే బాధ్యత మీ మీద ఉన్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలలో చైతన్యం అన్నది గుర్తించి మళ్లీ రీసర్వే చేస్తున్నారు. బీసీల తరపున వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీలందరూ ఏకమైన తరుణంలో బీసీలో ఉన్న ఉపాధ్యాయులు మా ఓట్లు మేము వేసుకుంటామనే ఐక్యత తీసుకొస్తున్నారు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులు గెలిచినట్లయితే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు యాదవ్, యాదవ విద్య వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు, బిసి యువజన అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్, యాదవ విద్య వంతుల జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సతీష్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్, కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు, జానపాటి శంకర్, మొదాల శ్రీనివాస్ యాదవ్, సుంకరబోయిన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను శనివారము స్థానిక జెవి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ బి.సురేష్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హరి ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తులసి, వెంకటేశ్వర్లు, శివశంకర్, సాయి వర్ధన్, వెంకటేశం, సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, చందన, శ్రీదేవి, మంజుల, ఫర్విన్ మరియు అధ్యాపకేతర బృందం యూడిసి ప్రవీణ్ కుమార్, రాజేష్, లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బొట్టుగూడ హైస్కూల్‌లో నో బ్యాగ్ డే కార్యక్రమాలు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి 4వ శనివారం నిర్వహించే నో బ్యాగ్ డే కార్యక్రమాల్ని ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థుల సంప్రదాయ నృత్యాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మపాల గిరిబాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, విషయ పరిజ్ఞానం పెంపొందడంతోపాటు ఆత్మ న్యూన్యతా భావం తొలగిపోయి చదువుల యందు గొప్పగా రాణించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ వై.శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి

## ఎస్ఐ మహేంద్రనాథ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు లక్ష సాధనకై నిరంతరం కృషి చేయాలని ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుపై కావలసిన పునాదులను ఈ దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడంలో నాగార్జున ఉన్నత పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని,భారతీయ సాంస్కృతిక, సాంప్రదాయాలతో పాటు నైతిక విలువలను తెలియజేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో రాణిస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రవ్యాంకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొహమ్మద్ మథిన్, యశ్వంత్, రమేష్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, మౌనిక, సునీత,యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పన్నులను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

## మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మార్చి 31తో ముగియానుండడంతో మున్సిపల్‌లోని ప్రజలు ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్సుల ఫీజులను సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించా లని మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం పన్నులు 2.12 కోట్లు ఉండగా ఇప్ప టి వరకు 40 శాతం 83.35 లక్షలు పన్నులు వసూలు కావడం జరిగిం దని మిగిలిన 60 శాతం పన్నులు ఒక కోటి 28 లక్షలు 95 వేల పన్నులు చెల్లించవలసి ఉందని అన్నారు. ఆస్తి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మీ సంబంధిత వార్డు అధికారి వద్ద కానీ లేదా బిల్ కలెక్టర్ వద్ద కానీ లేదా మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక కౌంటర్ యందు కానీ చెల్లించి రశీదు పొంది పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష



కోదాడ, మేజర్‌న్యూస్ : జాతీయఉపాధి హామీ పథకం పై కోదాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోదాడ యందు పిడి అప్పారావు శనివారం వివిధ రకాల పనులు, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల ఎంపీడీవోలు వివి రామచంద్రరావు, ఎస్.కె.సుష్మ, జి.హరి సింగ్ ఏపీవో, ఈసీలు, టిఏలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# విమాన అధిష్టాన పరివార విశేష హెూమములు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ బహుళ సప్తమి బుధవారం ఫిబ్రవరి 19 నుండి మాగ బహుళ దశమే ఆదివారము ఫిబ్రవరి 23 వరకు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజ కాచార్య శ్రీమద్ వేదమార్గ ప్రతిష్టాపనచార్య శ్రీ శ్రీ వానమామలై మఠం 31 వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజ గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవములు అత్యంత వైభవంగా నిర్వహింపబడుచున్నవి. ఫిబ్రవరి 22 శనివారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారి సువర్ణ దివ్య విమాన రాజ గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవములలో భాగంగా తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన అధిష్టాన పరివార విశేష హెూమములు, ఏకాశీత కలశ స్నపనము, మూలమంత్ర, మూర్తి మంత్ర, హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదన, నీరాజనం, మంత్రపుష్పము, చాతుమరై తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమములను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా శ్రీ శ్రీ వానమామలై మఠం 31వ మధురకవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేద పండితులు, పారాయనీకులు అత్యంత వైభవంగా నిర్వహించినారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో ఏ. భాస్కరరావు, ఉప కార్యనిర్వాహణాధికారి సహాయ కార్యనిర్వారణాధికారులు పర్యవేక్షకులు ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

